మాయను ప్రసిద్ధం చేస్తున్నారు. మాయను ప్రసిద్ధం చేసేవారుకదా! భయపడేవారు కాదు కదా! ఎలా అయితే వారు మా రాజ్యం అని చెప్తున్నారో అలాగే మీరు మాయకు ప్రతిజ్ఞచేస్తున్నారు, ఇప్పుడు మా రాజ్యం అని గర్జించి చెప్తున్నారు. ఇటువంటి బలవంతులు కదా! పంజాబ్ వారు కూడా బలవంతులు కదా! మహారాష్ట్ర వారు మహాన్ మరియు కర్ణాటక వారి విశేషత - మహాన్‌భావన. భావనకారణంగా భావనకు ఫలం సహజంగా లభిస్తూ ఉంటుంది. కర్ణాటక వారు భావనద్వారా మహాన్ ఫలం తినేవారు. అందువలనే సదా సంతోషంలో నాట్యం చేస్తూ ఉంటున్నారు. సంతోషం యొక్క ఫలం తినే అదృష్టవంతమైన ఆత్మలు! వారు (మహారాష్ట్ర వారు) మహాన్ సంకల్పధారులు. మరియు పంజాబ్ వారు మహాన్‌గా ప్రసిద్ధి చేసే మహాన్ రాజ్యాధికారులు. మరియు కర్ణాటక వారు మహాన్‌ఫలం తినేవారు. ముగ్గురు మహాన్ అయ్యారు కదా!

మహారాష్ట్ర అంటే అన్నింటిలో మహాన్. ప్రతి సంకల్పంలో మహాన్, స్వరూపంలో మహాన్. కర్మలో మహాన్. సేవ మహాన్. అన్నింటిలో మహాన్. ఈరోజు మూడు మహాన్ నదులు కలిసాయి. మహాన్‌నదులు కలిసాయి కదా! మహాన్ నదులకు మహాన్‌సాగరునితో కలయిక. అందువలనే కలయిక సభలోకి వచ్చారు. ఈరోజు సభ కూడా జరుపుకోవాలి కదా! మంచిది.

ఇలా సదా సమర్థంగా, సదా ప్రతి మహావాక్యం యొక్క స్వరూపంగా అయ్యేవారికి, చాలా కాలం సమర్థంగా, ఆత్మలను సమర్థంగా తయారుచేసేవారికి బాప్‌దాదా యొక్క సర్వ సమర్థతల యొక్క సంపన్న ప్రియస్మృతులు మరియు నమస్తే.

## సర్వశ్రేష్ఠ, సహజమైన మరియు స్పష్టమైన మార్గం.......19-12-84

సర్వశ్రేష్ఠ సహయోగి, సహజమైన,సరళమైన మార్గ ప్రదర్శక శివబాబా తన భాగ్యవాన్ పిల్లలతో మాట్లాడుతున్నారు :-

ఈరోజు బాప్‌దాదా విశేష స్నేహి, సదా తోడుని నిలుపుకునే తన యొక్క సహయోగులను చూస్తున్నారు. సాతీ అంటే సదా తోడుని నిలుపుకునేవారు. ప్రతి కర్మలో, సంకల్పంలో తోడుని నిలుపుకునేవారు.ప్రతి అడుగుపై అడుగు వేసి ముందుకు వెళ్ళేవారు.ఒక అడుగు కూడా మన్మతం, పరమతంపై వేసేవారు కాదు.ఇలా సదా సాతీ యొక్క తోడుని నిలుపుకునేవారు సదా సహజమార్గం యొక్క అనుభవం చేసుకుంటున్నారు.ఎందుకంటే బాబా మరియు శ్రేష్ట సహయోగులు ప్రతి అడుగు వేసి మార్గాన్ని స్పష్టంగా మరియు స్వచ్ఛంగా చేస్తున్నారు.మీరందరు కేవలం అడుగుపై అడుగు వేసి నడవాలి. మార్గం సరైనదా, సహజమైనదా, స్పష్టమైనదా - అని ఇలా ఆలోచించవలసిన అవసరం లేదు. ఎక్కడ బాబా యొక్క అడుగు ఉంటుందో అక్కడ శ్రేష్టమార్గమే. కేవలం అడుగు వేయండి మరియు ప్రతి అడుగులో కోట్లు తీసుకోండి. ఎంత సహజమైనది! బాబా సహయోగి అయ్యి తోడు నిలుపుకునేటందుకు సాకారమాధ్యమం ద్వారా ప్రతి అడుగురూపీ కర్మ చేసి చూపించడానికి సాకారసృష్టిపై అవతరిస్తున్నారు.ఇది కూడా సహజం చేయటానికి సాకార మాధ్యమాన్ని తయారుచేసారు.సాకారంలో అనుసరించటం, మరియు అడుగుపై అడుగు వేయటం ఇదైతే సహజమే కదా! శ్రేష్ట సహయోగి సహయోగుల కొరకు ఇంత సహజమైన మార్గం చెప్పారు


Created by Universal Document Converter

ఎందుకంటే సహయోగి అయిన బాబాకి తెలుసు, ఏ సహయోగులనైతే సహయోగులుగా చేసుకున్నారో వారు చాలా భ్రమించి ఉన్న కారణంగా అలసిపోయి ఉన్నారు. నిరాశగా, నిర్బలంగా ఉన్నారు. కష్టంగా భావించి బలహీనం అయిపోయారు అందువలనే సహజాతి సహజంగా కేవలం అడుగుపై అడుగు వేయండి అని ఇదే సహజ సాధనం చెప్తున్నారు. కేవలం అడుగు వేయటం అనేది మీ పని, నడిపించటం, తీరానికి చేర్చటం, అడుగు అడుగులో బలం నింపటం ఇవన్నీ సహయోగి పని. కేవలం అడుగుని తొలగించకండి. కేవలం అడుగు వేయటం అనేది కష్టం కాదు కదా! అడుగు వేయటం అంటే సంకల్పం చేయటం. సహయోగి ఏది చెప్తే, ఎలా నడిపిస్తే అలా నడుస్తాము. స్వయం నడిపించుకోకూడదు. స్వయం నడిపించుకోవటం అంటే అరవటం. ఇలా అడుగు వేయటం వస్తుంది కదా! ఇది కష్టమా? బాధ్యత తీసుకునేవారు బాధ్యత తీసుకుంటుంటే వారిపై బాధ్యత పెట్టటం రావటంలేదా? సాకారమాధ్యమాన్ని మార్గదర్శన స్వరూపంగా తయారుచేసి ఉదాహరణగా కూడా పెట్టారు మరి మార్గంపై నడవటం కష్టం ఎందుకు? సహజసాధనం, సెకను యొక్క సాధనం. సాకారరూపంలో బ్రహ్మబాబా ఎలా చేసారో, ఏది చేసారో అదే చేయాలి. తండ్రిని అనుసరించాలి.

ప్రతి సంకల్పాన్ని పరిశీలన చేసుకోండి.బాబా సంకల్పమే నా సంకల్పమా! అని. కాపీ చేయటం కూడా రావటంలేదా? ప్రపంచంవారు అయితే కాపీ చేయటం ఆపుతారు మరియు ఇక్కడ చేయాల్సింది కేవలం కాపీయే.సహజం అయ్యిందా లేదా కష్టం అయ్యిందా? ఎప్పుడైతే సహజమైన, సరళమైన, స్పష్టమైన మార్గం లభించింది కనుక అనుసరించండి. ఇతర మార్గాల వైపు ఎందుకు వెళ్తున్నారు?ఇతర మార్గం అంటే వ్యర్ధసంకల్పరూపీ మార్గం. బలహీన సంకల్పరూపీ మార్గం. కలియుగీ ఆకర్షణ యొక్క రకరకాల సంకల్పాల యొక్క మార్గం. కలియుగీ పాతతెలివి ద్వారా దేహ అహంకారానికి వశం అయిన సంకల్పాల మార్గం. ఈ మార్గాల ద్వారా అలజడి యొక్క అడవిలో చిక్కుకుపోతున్నారు. అక్కడి నుండి ఎంతగా తొలగించుకోవాలని ప్రయత్నిస్తున్నా అంతగా ముళ్ళు ఉన్న కారణంగా తొలగించుకోలేకపోతున్నారు. ముళ్ళు ఏమి ఉంటాయి? అక్కడ ఏమి ఉంటుంది, ఇక్కడ ఏమిటి అనే ముళ్ళు ఉంటున్నాయి. అక్కడక్కడ ఎందుకు అనే ముళ్ళు, అక్కడక్కడ ఎలా అనే ముళ్ళు ఉంటున్నాయి. అక్కడక్కడ తమ బలహీన సంస్కారాల ముళ్ళే ఉంటున్నాయి. నలువైపుల ముళ్ళే ముళ్ళు కనిపిస్తున్నాయి. మరలా వచ్చి రక్షించు అని సహయోగి గురించి అరుస్తారు. సహయోగి కూడా అంటున్నారు, అడుగుపై అడుగు వేయటానికి బదులు ఇతర మార్గం వైపు ఎందుకు వెళ్ళిపోయారు? అని. సహయోగి తోడు ఇవ్వటానికి స్వయం అవకాశం ఇస్తుంటే మరలా సహయోగిని ఎందుకు వదిలేస్తున్నారు? వేరు చేయటం అంటే తోడు వదిలేయటం. ఒంటరిగా ఎందుకు అవుతున్నారు? హద్దు తోడు యొక్క ఆకర్షణ ఏదోక సంబంధం యొక్క, ఏదోక సాధనం తన వైపు ఆకర్షితం చేసుకుంటుంది. ఈ ఆకర్షణ కారణంగా సాధనాన్ని లేదా వినాశీ సంబంధాన్ని తమ తోడుగా చేసుకుంటున్నారు లేదా సహాయంగా చేసుకుంటున్నారు అప్పుడు అవినాశి సహయోగిని వేరు చేసేస్తున్నారు. మరియు సహాయం కూడా తొలగిపోతుంది. అర్ధకల్పం ఈ హద్దు యొక్క తోడుని తోడుగా భావించి అనుభవం చేసుకున్నారు అది తోడా లేదా ఊబియా? చిక్కుకుపోయారా, పడిపోయారా లేదా గమ్యానికి చేరుకున్నారా? చాలా బాగా అనుభవం చేసుకున్నారు కదా! ఒక జన్మ యొక్క అనుభవీ కాదు కదా! 63 జన్మల యొక్క అనుభవీలు.


Created by Universal Document Converter

ఇంకా రెండు మూడు జన్మలు కావాలా? ఒకసారి మోసపోయిన వారు రెండవసారి మోసపోరు. ఒకవేళ మటిమాటికి మోసపోతూ ఉంటే వారిని భాగ్యహీనులు అని అంటారు. ఇప్పుడైతే స్వయం భాగ్యవిధాత బ్రహ్మాబాబా బ్రాహ్మణులందరి జన్మపత్రంలో శ్రేష్టభాగ్యం యొక్క రేఖను గీసారు కదా! భాగ్యవిధాత మీ యొక్క భాగ్యాన్ని తయారుచేసారు. భాగ్యవిధాత తండ్రి అయిన కారణంగా ప్రతి బ్రాహ్మణబిడ్డకు భాగ్యం యొక్క నిండు బండారా యొక్క వారసత్వం ఇచ్చారు. ఆలోచించండి, భాగ్యబండారా యొక్క యజమానికి పిల్లలైనవారికి ఏమి లోటు ఉంటుంది!

నా భాగ్యం ఏమిటి అని ఆలోచించవలసిన అవసరం కూడా ఉండదు. ఎందుకంటే భాగ్యవిధాత తండ్రిగా అయితే పిల్లలకు భాగ్యం యొక్క ఆస్తిలో ఏమి లోటు ఉంటుంది! భాగ్యఖజానాకి యజమాని అయిపోయారు కదా! అటువంటి భాగ్యవంతులు ఎప్పుడు మోసపోరు. అందువలనే సహజమైనమార్గం ఏమిటంటే, అడుగుపై అడుగువేయండి. స్వయానికి స్వయమే అలజడిలోకి వచ్చేస్తున్నారు, సహయోగి యొక్క తోడుని వదిలేస్తున్నారు. కేవలం ఒక విషయం యొక్క స్మృతి ఉంచుకోండి –మేము శ్రేష్టసహయోగికి సహయోగులం అని.పరిశీలన చేసుకోండి. సదా స్వయంతో సంతుష్టంగా ఉంటారు. సహజమార్గం అర్ధమైందా! సహజాన్ని కష్టంగా చేసుకోకండి. సంకల్పంలో కూడా ఎప్పుడూ కష్టం అనుభవం చేసుకోకూడదు. ఇలా ధృఢసంకల్పం చేయటం వస్తుందికదా, మరలా అక్కడికి వెళ్ళి కష్టం అని అంటారా! బాప్‌దాదా చూస్తున్నారు, పేరైతే సహజయోగి అని కష్టంగా అనుభవం చేసుకుంటున్నారు.తమనితాము అధికారిగా అనుకుంటున్నారు కానీ ఆధీనం అయిపోతున్నారు. భాగ్యవిధాతకు పిల్లలు మరలా నాకు భాగ్యం ఉందో, లేదో అనిఆలోచిస్తున్నారు. నాభాగ్యం ఇంతేనా అనుకుంటున్నారు. అందువలనే స్వయానికి స్వయం తెలుసుకోండి మరియు సదా స్వయాన్ని ప్రతి సమయం సహయోగిగా భావించి నడవండి. మంచిది.

ఇలా సదా ప్రతి అడుగుపై అడుగు వేసేవారికి, తండ్రిని అనుసరించేవారికి, సదా ప్రతి సంకల్పంలో సహయోగి యొక్క తోడుని అనుభవం చేసుకునేవారికి, సదా ఒక సహయోగి తప్ప మరెవ్వరు లేరు ఇలా ప్రీతిని నిలుపుకునేవారికి, సదా సహజయోగి, శ్రేష్ట భాగ్యవాన్ విశేషాత్మలకు బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు మరియు నమస్తే.

## ఈశ్వరీయ స్నేహం యొక్క గొప్పతనం......24-12-84

దాత మరియు విదాత బాప్‌దాదా తన యొక్క స్నేహి పిల్లలతో మాట్లాడుతున్నారు :-

ఈరోజు స్నేహ సాగరుడు తన యొక్క స్నేహి చాత్రకులైన పిల్లలను కలుసుకునేటందుకు వచ్చారు. అనేక జన్మల నుండి ఈ సత్యమైన అవినాశి ఈశ్వరీయ స్నేహం యొక్క దాహంతో ఉన్నారు. జన్మజన్మల నుండి దాహంతో చాత్రకులుగా ఉన్న ఆత్మలకు ఇప్పుడు సత్యమైన స్నేహం, అవినాశి స్నేహం అనుభవం అవుతుంది. భక్తి ఆత్మలుగా ఉన్న కారణంగా పిల్లలైన మీరందరు స్నేహం యొక్క బికారీగా అయిపోయారు. ఇప్పుడు బాబా బికారి నుండి స్నేహ సాగరుని వారసత్వానికి అధికారిగా తయారుచేస్తున్నారు.అనుభవం ఆధారంగా అందరి మనస్సు నుండి ఇప్పుడు ఈ మాట స్వతహాగానే వస్తుంది –ఈశ్వరీయస్నేహం మా యొక్క జన్మసిద్ధ అధికారం

Created by Universal Document Converter